కీసరగుట్ట ఈవోగా కట్టా సుధాకర్‌రెడ్డి

కీసర, జూన్ 22: కీసరగుట్ట ఈఓగా కట్టా సుధాకర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు. గతంలో కీసరగుట్ట ఈవోగా పనిచేసిన కట్టా సుధాకర్‌రెడ్డి గత సంవత్సరం కీసరగుట్ట నుంచి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో నరేందర్ ఈవోగా విచ్చేశారు. మళ్లీ శని వారం కీసరగుట్ట ఈవోగా సుధాకర్‌రెడ్డి విచ్చేశారు. ఆయన బాధ్యతలు స్వీకరిం చారు. అంతకుముందు ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ, వేదపండితులు ఈవోగా సుధాకర్‌రెడ్డికు స్వాగతం పలికి శాలువతో సత్కరించి వేదపండితుల చేత ఆశీర్వచనం చేయించారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

మల్కాజిగిరి,జూన్ 22: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని తెలంగాణ సెక్యూ రిటీ ప్రింటింగ్ ప్రెస్ చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీకర ప్రధాన్ అన్నారు. శనివారం మౌలా లిలోని వాత్సల్య సింధు సెంటర్‌లో జరిగిన సమావేశంలో 90రోజుల పాటు స్వయం ఉపాధిలో నర్సింగ్ అసిస్టెంట్స్ శిక్షణ పొం దిన విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా భారతి న్యూఢిల్లీ అధ్యక్షులు పన్నాలాల్ , స్కిల్ డెవలప్మెంట్ సీఈఓ ఆశిష్‌జైన్, తెలంగాణ అధ్యక్షులు దుర్గారెడ్డి, ప్రింటింగ్ ప్రెస్ జనరల్ మేనేజర్ దుర్గ ప్రసాద్ పాల్గొన్నారు.

25న క్రీడా పాఠశాలలో ప్రవేశానికి ఎంపిక

మేడ్చల్, జూన్ 22 : తెలంగాణ క్రీడా పాఠశాలలో 4వ తరగతిలో విద్యార్థుల ప్రవేశానికి మండల స్థాయిలో ఎంపిక శిబి రాన్ని ఈనెల 25వ తేదీన నిర్వహించను న్నట్టు మండల విద్యాధికారి వసంతకు మారి ఒక ప్రకటనలో తెలిపారు. మేడ్చల్ మండలానికి సంబంధించిన శిబిరం మేడ్చల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతుందన్నారు. సెప్టెంబర్ 1, 2015 నుంచి ఆగస్టు 31, 2016 మధ్య కాలంలో జన్మించిన వారు క్రీడా పాఠశాలలో ప్రవేశా నికి అర్హులని తెలిపారు. ఆసక్తిగల విద్యా ర్థులు ఆధార్, పుట్టిన తేదీ, 5 పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు, పాఠశాల బోనాఫైడ్, 3వ తరగతి ప్రోగ్రెస్ కార్డు, 5 పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు తదితర పత్రాలతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 25న ఉదయం 9 గంటలకు జరిగే శిబిరానికి హాజరుకావాల న్నారు. వివిధ రకాల పోటీల ద్వారా విద్యా ర్థుల ఎంపిక జరుగుతుందని ఆమె తెలి పారు. అలాగే మూడుచింతపల్లి, శామీర్ పేట మండలాలకు సంబంధించి ఎంపిక శిబిరం ఈ నెల 24వ తేదీన శామీర్‌పేట లోని మినీ స్టేడియంలో ఉదయం 9 గంట లకు ప్రారంభం అవుతుందని ఎంఈవో తెలిపారు. వివరాలకు 9951008956, 9618526432, 9676730030 తది తరనంబర్ సంప్రదించాలని సూచించారు.

టీజీఏఐఎంఎస్ యాప్ ద్వారా విద్యుత్ సమస్యల పరిష్కారం

శామీర్‌పేట/మేడ్చల్, జూన్ 22: విద్యు త్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలన్న లక్ష్యంతో టీజీఎస్‌పీడీసీఎల్ అనే యాప్‌ను రూపొందించినట్టు విద్యుత్ శాఖ డీఈ శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు. దీని ద్వా రా విద్యుత్ సరఫరా విభాగంలో వినియో గిస్తున్న మొత్తం సాంకేతిక వ్యవస్థ అంటే పోల్స్, ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్లు తదితర పరి కరాలు ఏ విధంగా పని చేస్తున్నాయి, అం దులోని లోపాలను ఈ యాప్ ద్వారా రికా ర్డు చేసుకొని సరిదిద్దే కార్యక్రమాన్ని చేపట్టా లని సంకల్పించినట్టు చెప్పారు. యాప్ విని యోగంలో భాగంగా మేడ్చల్ డివిజన్ పరి ధిలో దాదాపు 12 టీంలను ఏర్పాటు చేశా మన్నారు. ఏఈలు, సబ్ ఇంజినీర్లు, సిబ్బం దితో కలిపి టీంలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈనెల 24వ తేదీ ఉదయం 8 గంటల నుంచి క్షేత్ర స్థాయి సర్వే చేపట్టను న్నట్టు తెలిపారు. కాలనీ అసోసియేషన్ పెద్దలు, విద్యుత్ వినియోగదారులను సర్వే టీం కలుస్తాయని, ఏమైనా లోపాలు ఉంటే తెలపాలని కోరారు. ప్రస్తుతం 11కేవీ, 33కేవీ సంబంధిత లైన్ల సర్వే జరుగుతుం దని ఆయన తెలిపారు.

జవహర్‌నగర్‌లో 26న తైబజార్ వేలం

జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరే షన్‌లో తై బజార్ వేలం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఈ నెల 26న ఉదయం 11గంటలకు కార్పొరేషన్ కార్యా లయంలో తైబజార్ వేలం వేయనున్నట్లు చెప్పారు. ఆసక్తిగల గుర్తింపు పొందిన కాంట్రాక్టర్లు నిర్ణీత సమయానికి వేలంలో పాల్గొనాలని కోరారు.

బోడుప్పల్ 2న...

బోడుప్పల్, జూన్22: బోడుప్పల్ నగర పాలక సంస్థపరిధిలో ఎనిమిదిన్నర నెల లకు తైబజారు నిర్వహణకు మున్సిపల్ అధికారులుదరఖాస్తులను ఆహ్వానిస్తు న్నారు. జూలై 16నుంచి 2024 31మార్చి 2025 తైబజారు రుసుము హక్కును లీజు కిచ్చుటకు జూలై 2న ఉదయం 11గంట లకు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో బహిరంగ వేలము నిర్వహిస్తున్నట్లు కమిష నర్ రామలింగం వెల్లడించారు. ఈ మేరకు వేలంలో పాల్గొనే అభ్యర్థులు బోడుప్పల్ నగరపాలక సంస్థ పేరిట రూ.10వేల డీడీని చెల్లించి కార్యాలయంలో జూలై1 సాయం త్రం దరఖాస్తు ఫారం పొందాలని సూచిం చారు. వివరాలను రెవెన్యూ అధికారిని సంప్రదించాలని ఆయన తెలిపారు.

కార్మికుల సంక్షేమానికి కృషి

కార్మికులతో మాట్లాడుతున్న బీఆర్‌టీయూ యూనియన్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, జూన్ 22: కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మేడ్చల్ పారిశ్రా మికవాడలోని రానే ఇంజన్ వాల్స్ పరిశ్రమం గేట్ వద్ద యూనియన్ ఎన్నికల్లో గెలిచిన తర్వాత జెండాను ఆవిష్కరించారు. కార్మికుల సంక్షేమ కోసం కృషి చేస్తామని బీఆర్‌టీయూ అధ్యక్షులు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కార్మికులకు హామీ ఇచ్చారు. ప్లాంట్ హెడ్ రెడ్డి కుమార్‌ను కలిశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్య క్షుడు, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులకు మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు. కార్మికుల సంక్షేమంతో పాటు మెరుగైన వేతన ఒప్పందం కోసం యాజమా న్యంను ఒప్పిస్తామని అన్నారు. కార్మికుల హక్కులకు భంగం వాటిల్లకుండా కార్మికులు, యాజమాన్యం సహ కారంతో న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్ర మంలో యూనియన్ సభ్యులు నారాయణ, అడ్వైజర్ శంభూ ప్రభాకర్, కొత్తపేట రమేష్, ప్రధాన కార్యదర్శి నరసింహచారి, విట్టల్, యాదగిరి, గోపాల్, శీను, సుద ర్శన్, వెంకట్రావు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందజేస్తాం..

పేదలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందజేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం బోయి న్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ బీజేఆర్ నగర్ బస్తీకి చెందిన శోభారాణి చికిత్స సీఎం సహాయ నిధి నుచి మంజూరైన రూ.1.50లక్షల చెక్కును ఎమ్మెల్యే వారికి అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ పేదలకు ఇంటి వద్ద ఆరోగ్య సేవలు అందించడానికి బస్తీ దవాఖానలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మల్కాజిగిరిలో ఏరియా దవాఖానతో సేవలంది స్తున్నామన్నారు. కార్యక్రమంలో జవహర్‌నగర్ కార్పొరేటర్ మురు గేష్, ఉపేందర్, రమేష్, శ్రీనివాస్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీల సమగ్రాభివృద్ధికి చర్యలు: ఎమ్మెల్యే

ఉప్పల్, జూన్ 22: నియోజకవర్గంలోని కాలనీల సమగ్రాభివృద్ధికి చర్యలు చేపట్టామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. నాచారం డివిజన్‌లోని కార్తీకేయనగర్ వీధి నంబర్ 9, 10లలో రూ.40 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్‌తో కలిసి శనివారం ఎమ్మెల్యే ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలోని సమ స్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీవాసులకు రోడ్డు సమస్యలు లేకుండా ప్రణాళికతో ముందుకుసాగుతున్నామని చెప్పారు. రోడ్డు పనుల్లో జాప్యం లేకుండా చూడాలని అధికారులు ఆదే శించారు. కాలనీలోని సమస్యల సత్వర పరిష్కారానికి నిధులు తీసు కువస్తున్నామని తెలిపారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, కుటుంబసభ్యుడిగా కష్టాలో భాగస్వామిగా ఉంటామన్నారు. డివిజన్ లోని అభివృద్ధి పనులు సత్వరం పూర్తిచేసేలా చూస్తామని కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేకర్ అన్నారు. కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ లింగారావు, నాయకులు సాయిజెన్ శేఖర్, అధ్యక్షుడు ముత్యంరెడ్డి, రామకృష్ణ, రాంచందర్, కాలనీవాసులు, పాల్గొన్నారు.

నాచారం కార్తికేయనగర్‌లో పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

గీత కార్మికుల సంక్షేమానికి కృషి

చర్లపల్లి: నియోజకవర్గ పరిధిలోని గీత కార్మికుల సంక్షేమానికి తన వంతు కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్‌కు చెందిన గీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి గీత కార్మికుల సమస్య లను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం గీత కార్మికు కోసం చర్ల పల్లిలోని సర్వే నెంబర్ 278లో ఐదు ఎకరాల భూమిని కేటాయించిం దని, ఈ భూమిలో ఈత చెట్ల పెంపకం చేపట్టారని, భూమి మధ్యలో వాకింగ్ ట్రాక్, సీవరేజీ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేయడంతో ఈత చెట్లు పెరగడం లేదంటూ తనకు ఫిర్యాదు చేశారు. వెంటనే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి స్థలం కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామ న్నారు. కార్యక్రమంలో నాయకులు మహేశ్‌గౌడ్, గీత పారిశ్రామిక సహకార సంఘం అధక్షుడు ఆనంద్‌గౌడ్, నర్సింహగౌడ్, రాంచందర్ గౌడ్, ఆనంద్‌రాజుగౌడ్, అంజయ్యగౌడ్, నాథం గౌడ్, రాములు గౌడ్, ఆశోక్ గౌడ్, శశికాంత్‌గౌడ్, శ్రావణ్‌కుమార్‌గౌడ్, చెన్నయ్యగౌడ్ తది తరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని మేడ్చల్ మండల బీఆర్ఎస్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. వివిధ అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్, మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, ప్రధాన కార్య దర్శి సుదర్శన్, వైస్ ప్రెసిడెంట్ రఘుపతి రెడ్డి, డబిల్‌పూర్ మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి, డబిల్‌పూర్ పీఏసీఎస్ చైర్మన్ సురేశ్ రెడ్డి, నాయకులు హరత్ రెడ్డి, యూసుప్, భాస్కర్, జీవన్ పాల్గొన్నారు. -మేడ్చల్, జూన్ 22

మహిళా సాధికారతే లక్ష్యం



మజీద్‌పూర్‌లో డ్వాక్రా మహిళా సహకార సంఘం భవనాన్ని ప్రారంభించిన జడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి

శామీర్‌పేట, జూన్ 22: మహిళా సాధికారతే లక్ష్యంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మేడ్చల్ జడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి అన్నారు. మజీ ద్‌పూర్‌గ్రామంలో శనివారం డ్వాక్రా మహిళా సహకార సంఘం భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. రాబోయే రోజుల్లో మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఎన్నో కార్యక్రమాలు చేపట్టనుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అశోక్‌రెడ్డి, స్పెషల్ అధి కారి పూర్ణిమ, మాజీ సర్పంచ్ ఎల్ల మల్లేశ్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ మాధవి, నాయకుడు తుంకి రమేశ్, భాస్కర్‌గౌడ్, వెంకటేశ్, సత్యవతి, నవనీత, నర్మద, వనజ, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణ సజావుగా జరగాలి

సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి, జూన్ 22:పారిశుధ్య నిర్వహణ సజావుగా జరగాలని మల్కా జిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ సూచిచారు. శనివారం సికింద్రాబాద్‌లోని జోనల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో శ్రవణ్ మాట్లాడుతూ డివిజ న్‌లో పది రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అదనపు సిబ్బందిని ఏర్పా టుచేసి చెత్తను సేకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ అడిష నల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, డీఈ మాధవి, సూపర్‌వైజర్స్ శ్రీనివాస్, నాగ రాజు తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌లో సమస్యలు పరిష్కరించాలి

ఉప్పల్, జూన్ 22 : నాచారం డివిజన్‌లోని భూగర్భ డ్రైనేజీ, తాగునీటి సరఫరాలో సమస్యలపై శనివారం జలమండలి మేనేజర్‌తో నాచారం డివి జన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ సమావేశమైనారు. సమస్యలపై సమీ క్షించి, పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. నాచారం ఓల్డ్ విలేజ్‌లో, ఇందిరానగర్, మసీద్‌గల్లిలో సమస్యల పరిష్కారా నికి పనులు చేపట్టేవిధంగా చూడాలన్నారు. భూగర్భ డ్రైనేజీ, మంచినీటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం చేయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిజెన్ శేఖర్, విఠల్‌యాదవ్, భూపాల్‌రెడ్డి, కట్ట బుచ్చన్నగౌడ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

మల్లాపూర్/కాప్రా, జూన్ 22: ఓల్డ్ మల్లాపూర్ కమ్యూనిటీ హాలు అభి వృద్ధిపనులను వేగవంతం చేయాలని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేం దర్‌రెడ్డి ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. శనివారం మల్లాపూర్ డివి జన్ పరిధిలోని ఓల్డ్‌మల్లాపూర్ కమ్యూనిటీహాలు (కౌండిన్యభవనం) మొదటి అంతస్తులో జరుగుతున్న అభివృద్ధిపనులను స్థానికులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈ స్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ భిక్షపతి, రాజు గౌడ్, సాయి, సాయిగౌడ్, రాజేష్, రఘు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సత్యంకు సీఎం పరామర్శ

మల్కాజిగిరి, జూన్ 22: చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి ఆత్మహత్య చేసుకోవడంతో సీఎం రేవంత్‌రెడ్డి శనివారం అల్వాల్‌లోని పంచ శీల కాలనీలో వారి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే సత్యం కుటుంబసభ్యులను పరా మర్శించారు. అనంతరం ఎమ్మెల్యే భార్య రూపాదేవి చిత్రపటానికి సీఎం పూలు వేసి నివాళులర్పించారు. సీఎం వెంట ఎమ్మెల్యే కే.సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు, సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, ఖైరాతా బాద్ డీసీసీ అధ్యక్షుడు రోషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి నూతన కార్యవర్గం కృషి చేయాలి



ఉద్దెమర్రి విష్ణు, శివాలయం కమిటీ ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, జడ్పీటీసీ హరివర్ధన్‌రెడ్డి,

శామీర్‌పేట, జూన్ 22 : ఆలయాభివృద్ధి లక్ష్యంగా నూతన కార్యవర్గం కృషి చేయాలని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మూడుచింతలపల్లి మండలం ఉద్దెమ ర్రిలోని అక్కన్నమాదన్న శ్రీవిష్ణు శివాలయంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య అంగరంగ వైభవంగా ప్రమాణ స్వీకారం చేయించి నియా మక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, జడ్పీటీసీ హరివర్ధన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్ నర్సింలుగౌడ్, మాజీ ఏఎంసీ చైర్ పర్సన్ సుగుణ విష్ణుగౌడ్, మాజీ సర్పంచ్‌లు వెంకటేశ్, బాల్‌నర్సింలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింలుయాదవ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవిష్ణు శివాలయం నూతన కమిటీ

ఉద్దెమర్రి గ్రామంలోని అక్కన్న మాదన్న నిర్మిం చిన శ్రీ విష్ణు శివాలయం నూతన కమిటీ చైర్ పర్సన్ ఉమ మహేశ్వరి, రవీందర్‌గౌడ్, రాజిరెడ్డి, రమేశ్, ప్రధానార్చ కుడు వెంకటేశ్వర శర్మలను నియమించి నియామక పత్రాన్ని అందజేశారు.

రోడ్డును బాగు చేయాలని కాలనీవాసుల ధర్నా

ధర్నా చేస్తున్న ఆర్టీసీ కాలనీ వాసులు

మల్కాజిగిరి, జూన్ 22: రోడ్డును బాగు చేయాలంటూ కాలనీవాసులు నడీ రోడ్డుపైన ధర్నా నిర్వహించారు. శని వారం మౌలాలి డివిజన్ ఆర్టీసీ కాలనీలో ఎనిమిది నెలల క్రితం మెయిన్ రోడ్డులో సీసీ రోడ్డు వేయడానికి బీటీ రోడ్డును తవ్వి వదిలేశారు. రోడ్డులో గుంతలు పడడంతో తరచూ వాహనదారులకు ప్రమాదాలు జరుగుతూ దవా ఖానల పాలవుతున్నారు. రోడ్డును బాగు చేయండంటు సర్కిల్ డీసీ రాజుకు వినతి పత్రాలు ఇచ్చినా, సోమవారం జరిగే 'ప్రజావాణి'లో ఫిర్యాదు చేసినా పట్టించుకోక పోవ డంతో ఆగ్రహంతో ధర్నా చేశారు. అధికారులు స్పందిం చి వెంటనే సీసీ రోడ్డు వేయా లని, లేదంటే నిరవధిక నిరా హార దీక్ష చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో మోహన్ యాదవ్, పద్మ, బిందు, శోభ, సుబ్బు, దస్తగిరి, శెట్టి, పాండు, సతీష్, శేఖర్, మేకల దీప్తియాదవ్, శ్రీలతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిలుకానగర్‌లో పోలీస్ అవుట్‌పోస్టుకు సిబ్బందిని నియమించాలి

ఉప్పల్, జూన్ 22: చిలుకానగర్‌లో పోలీస్ అవు ట్‌పోస్టుకు సిబ్బందిని నియమించాలని కోరుతూ చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ శనివారం మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి, ఉప్పల్ సీఐ ఎలక్షన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, జగన్, శ్రీనివాస్, రామాంజనేయులు, రాజు, నాగయ్య, పీటర్‌పాల్, పాల్గొన్నారు.

ఏసీపీ చక్రపాణికి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ బన్నాల

పాషా పబ్లిక్‌స్కూల్‌లో యాంటీ డ్రగ్స్‌పై అవగాహన చేస్తున్న ఎస్సై శ్రీనివాస్ తదితరులు

విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగాఉండాలి

పాషా పబ్లిక్‌స్కూల్‌లో విద్యార్థులకు యాంటీ డ్రగ్స్‌పై శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ ఎస్సై శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు యువతను అలవాటు పడితే జీవిత స్వ నాశనం అవుతుందని అన్నారు. విద్యార్థు లు, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్య క్రమంలో అధ్యాపకులు నిరీక్షణ్ తదితరులు పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్, జూన్ 22: వినాయకనగర్ డివిజన్‌లోని

పలు కోర్సుల్లో బ్యాక్‌లాగ్స్ రాసేందుకు వన్‌టైమ్ ఛాన్స్

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 22: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సులు పూర్తి చేసి బ్యాక్ లాగ్ సబ్జెక్టులు మిగిలిన విద్యార్థులకు వన్‌టైమ్ చాన్స్ కల్పించినట్లు ఓయూ ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ ప్రొఫెసర్ రాములు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ, ఎంఈడీ, బీపీఈడీ, ఎంపీఈడీ, బీఈడీ స్పెషల్ ఎడ్యుకే షన్, ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ కోర్సుల్లో బ్యాక్‌లాగ్ పరీ క్షలకు హాజరయ్యేందుకు విద్యార్థులకు ఈ అవకాశం కల్పిం చినట్లే పేర్కొన్నారు. అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్ష ఫీజును వచ్చే నెల 10లోగా , రూ. 300 అపరాధ రుసుముతో 12 లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని సూచించారు. అన్ని కోర్సుల పరీక్షలకు సాధారణ పరీక్ష ఫీజుతోపాటు పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న సిలబస్, పరీక్షా విధానంలోనే అభ్యర్థులు పరీక్షలకు హాజరుకావాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. పరీ క్షలను ఆగస్టులో నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఎంఈ, ఎంటెక్ రీవాల్యుయేషన్ ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఈ, ఎంటెక్ పరీక్షలకు సంబంధించి రీవాల్యుయేషన్ ఫలితాలను విడు దల చేసినట్లు ఓయూ ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. రెండో సెమిస్టర్ మెయిన్, మొదటి, మూడో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షల రీవాల్యుయేషన్ ఫలితాలనువిడుదల చేసినట్లే పేర్కొన్నారు.

వివిధ కోర్సుల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులు

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షల ఫలితాలకు సంబంధించి రీవాల్యుయేషన్‌కు దరఖా స్తులు కోరుతున్నట్లు ఓయూ ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఫార్మసీ (పీసీఐ) అన్ని సెమిస్టర్ల మెయిన్, బ్యాక్‌లాగ్, పీజీ డిప్లొమా ఇన్ కలినరీ ఆర్ట్స్ మొదటి సెమిస్టర్ మెయిన్ పరీక్షా ఫలితా లను ఇప్పటికే విడుదల చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు తమ మార్కుల మెమోలను మూడు వారాల తరువాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవచ్చని సూచిం చారు. ఈ ఫలితాలపై రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకో వాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి, ఈ నెల 29 లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దర ఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రూ.200 అపరాధ రుసు ముతో వచ్చే 1 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈనెల 29లోగా తమ కార్యా లయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు www.osmania.ac.in వెబ్‌సైట్‌లో చూసు కోవచ్చని పేర్కొన్నారు.

పత్రాలతో రండి... వాహనాలు తీసుకువెళ్లండి

ఉప్పల్, జూన్ 22: రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో 37 గుర్తుతెలియని బైక్‌లు ఉన్నాయని ఉప్పల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి తెలి పారు. వాహన యాజమానులు సంబంధిత పత్రాలతో వచ్చి వాహనాలను తీసుకువెళ్లాలని సూచించారు. వివరాల కోసం 040-27853931 నెంబర్‌లో, పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని తెలిపారు.

కేంద్రమంత్రి 'బండి'కి వినతి



రామంతాపూర్,జూన్ 22 : రాష్ట్రంలో విశ్వబ్రాహ్మ ణులు సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లా లని కోరుతూ శనివారం మాజీ కౌన్సిలర్ చింతోజు శ్రీనివాసాచారి ఆధ్వర్యంలో కేంద్రహోం శాఖ సహాయం మంత్రి బండి సంజయ్‌ను కలిసి విన్నవించారు.అనంతరం మంత్రిని శాలువాతోఘనంగా సన్మానించారు.

ANITHA
NURSING & VOCATIONAL JUNIOR COLLEGE
(Recognised by Govt. of T.G.)
Affiliated to Board of Intermediate Education Hyd. T.G.
Near Uppal Bus Depot, Hyderabad-98
ADMISSIONS OPEN for PARAMEDICAL COURSES
MPHW(F) - 2 Yrs - Female only
MLT (Voc.) -2 Yrs - Co-Education
SAI ANITHA MULTI SPECIALITY HOSPITAL PREMISES
Eligibility: SSC Pass/INTER Pass or Fail
Placement Opportunities in: State & Central Govt. & Pvt. Sectors
For More details Contact: MARRI SANGEETHA REDDY
Ph: 9030728810, 9849034330

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం